క్లుప్తంగా

విజయభేరి సభను విజయవంతం చేయాలి

మద్దూరు: కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని తుక్కుగూడలో నిర్వహించే విజయభేరి సభను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు విజయవంతం చేయాలని జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, కొత్తపల్లి, మద్దూరు మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, నర్సింహ, రమేష్‌రెడ్డి, చంద్రమోహన్, మల్లికార్జున్, బాబుస్వామి విలేకరుల సమావేశంలో శనివారం తెలిపారు. జాతీయ కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గేలు సభకు విచ్చేసి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలను ప్రకటిస్తారని తెలిపారు.

నిరవధిక సమ్మె నోటీస్ అందజేత



మాగనూర్: ఆశ కార్యకర్తల సమస్యలను ఈ నెల 25లోపు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ పుంజనూర్ ఆంజనేయులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో పీహెచ్‌సీ ఎదుట ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సూపర్‌వైజర్ వెంకటేష్‌గాడ్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివకుమార్‌రెడ్డి జన్మదినం



నారాయణపేట: మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం సీవీఆర్ భవన్, పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో కేక్‌కట్‌చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం లాల్‌మజీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సదాశివారెడ్డి, సుధాకర్, ఎండీగౌస్, రాజిరెడ్డి, గోపాల్, సలీం యూసుఫ్‌తాజ్ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: మాజీ డీసీసీ అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం మండలంలోని వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సంజీవరాయ ఆలయంలో ప్రత్యేక పూజలుచేసి ఆలయ ఆవరణలో కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, లక్ష్మణ్, శివకుమార్, తంబలిరఘు, వెంకట్రాములు, వెంకటప్ప, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

మరికల్: జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండలంలోని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలకు పండ్లు, స్వీట్లను పంచుకున్నారు. కార్యక్రమంలో సూర్యమోహన్, వీరన్న, కృష్ణయ్య, రామకృష్ణ, సత్తన్న, హరిష్, ఆంజనేయులు, మొగులప్ప, రాజు, అంజిరెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు



నారాయణపేట: సమగ్రశిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలని, మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం తో 12వ రోజుకు చేరాయి. ఈ మేరకు సీఆర్‌పీలు హుసెనప్ప, అరుణ మాట్లాడుతూ.. గత పదేళ్లుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నామన్నారు. విద్యాశాఖలో విలీనంచేసి ఉద్యోగ భద్రతకల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ దీక్షలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులు, యూనియన్ నాయకులు అల్తాఫ్ హుసెన్, శివకుమార్, రత్నమాల, సరస్వతీ, పరిమళ, సునీత, శశి, అనిల్, నాసిర్, నారాయణ, నాగేందర్, వెంకట్‌రెడ్డి, కరిష్మా, రాజేశ్వరి, నవీన్, సాయినాథ్ పాల్గొన్నారు.

ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలి

నారాయణపేట: జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆటో స్టాండ్‌ను ఏర్పాటుచేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి నర్సింహ, జిల్లా అధికార యంత్రాంగాన్ని, ప్రజాప్రతినిధులను కోరారు. శనివారం జిల్లా కేంద్రంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కొత్తబస్టాండ్ వద్ద ఆటో వర్కర్స్ జనరల్‌బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కోటకొండ, అభంగాపూర్, బండగొండ, తిరుమాలపూర్, అప్పిరెడ్డిపల్లి, బొమ్మన్‌పాడు, అమ్మిరెడ్డిపల్లి, అప్పక్‌పల్లి, కొల్లంపల్లి, చిన్నజట్రం, జాజాపూర్, శేర్నపల్లి గ్రామాల ప్రజలు నిత్యం నారాయణపేటకు వచ్చి పోతుంటారన్నారు. ఆటో కార్మికులను అక్కడ ఆటోలను నిలుపోద్దంటూ మున్సిపల్ కమిషనర్, బస్సు డీపోమేనేజర్, పోలీసులు కలసి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అధికారుల బెదిరింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ముందు ఈ నెల 19న ధర్నా చేపడుతున్నట్లు వెల్లడించారు. బి.వర్ధన్, యూసుఫ్, మాణిక్యప్ప, లక్ష్మణ్, అంజీ, శ్రీను, కతలప్ప పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



కోస్గిలో.. సమ్మె శిబిరంలో కాంగ్రెస్ నాయకులు



మక్తల్‌లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

మక్తల్: అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషిచేయాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని కోరుతూ శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ ఆంజనేయులు మాట్లాడుతూ.. అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ ప్రయోజనం రూ.10 లక్షలు టీచర్లకు, రూ. 5 లక్షలు ఆయాలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతకుముందు పట్టణంలోని పురవీధుల గుండా ర్యాలీగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ధర్నాలో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ ఆంజనేయులు, మండల కన్వీనర్ గోవిందరాజు, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీహరి, నర్సింహ తదితరులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి జమున, రాధిక, శ్రీలత, అంబిక, జయమ్మ, కవిత, లక్ష్మీ, సుకన్య, సునీత, సురేఖ, మల్లమ్మ, భాగ్యమ్మ, లింగమ్మ, వెంకటమ్మ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని



మద్దూరులో

శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చేపట్టిన నిరవధిక సమ్మెకు శనివారం కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించి ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. పదవీ విరమణ చేసిన టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ వార్ల విజయ్‌కుమార్, రఘువర్ధన్‌రెడ్డి, తుడుం శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు, గోవర్ధన్‌రెడ్డి, భానునాయక్, నాగులపల్లి నరేందర్, గిరిప్రసాద్ రెడ్డితోపాటు యూనియన్ ప్రతినిధులు చంద్రకళ, ఉమామహేశ్వరి, బారతీ, రమాదేవి, పుష్పలత పాల్గొన్నారు.

మద్దూరు: అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు.. కేసీఆర్ ప్రభుత్వం నిరంకుశపాలన పరాకాష్టకు చేరిందని, త్వరలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి తమ సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. కార్యక్రమంలో నర్సింహ, మహేందర్‌రెడ్డి, నాయకులు సంజీవ్, చంద్రమోహన్, మల్లికార్జున్, రమేష్‌రెడ్డి, బాబుస్వామి, భీములు, యాదవరెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించాలి



నర్వలో మాట్లాడుతున్న గుడిసె వెంకటయ్య



మక్తల్‌లో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నర్వ: 18 నుంచి 22 వరకు నిర్వహించనున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడ గుడిసె వెంకటయ్య డిమాండ్ చేశారు. శనివారం అంబేడ్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలేదీక్షలకు ఆయన పాల్గొని మాట్లాడారు.. ఈ దీక్షలకు కాంగ్రెస్ మద్దతు పలికారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

మక్తల్: ఈ నెల 18నుంచి 22 వరకు జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాల్సిన నైతికబాధ్యత బీజేపీదేనని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు వెంకటయ్య, బోడితేజ అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్షలు చేపట్టారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. సమస్య పరిష్కారమయ్యే వరకు ఉద్యమం ఆగదన్నారు. అనంతరం కేవీపీఎస్ ఉపాధ్యక్షుడు లింగన్న, నారాయణ, రాములు, విజయ్‌కుమార్, కృష్ణ వారికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో వెంకటేష్, భీమేష్, రాములు, రవి, శివరాజ్, అంజప్ప పాల్గొన్నారు.

కోస్గి: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ నెల 21, 22న టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'చలోఢిల్లీ' ధర్నాను విజయవంతం చేయాలని నియోజకవర్గ అధ్యక్షుడు బ్యాగరి రాములు సూచించారు. ఈ మేరకు శనివారం స్థానిక శివాజీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా పోస్టర్‌ను నాయకుల తో కలిసి ఆవిష్కరించారు. నర్సింహులు, వెంకటయ్య, యాదయ్య, బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ: వచ్చే పార్లమెంట్ సమావేశంలో ఎస్సీవర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గండి బాల్‌రాజ్ అన్నారు. శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్‌ను విడుదల చేశారు. వెంకటయ్య, కొండన్న, గోవింద్, రామచంద్రయ్య, బాలయ్య, ఈశ్వరయ్య, కడుపన్న, లక్ష్మయ్య, కతలయ్య, తిరుపతయ్య, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మట్టివిగ్రహాల తయారీ



విద్యార్థి బృందాలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నారాయణపేట: జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్‌లో శనివారం వినాయక చవితి సందర్భంగా విద్యార్థులకు మట్టివిగ్రహాల తయారీ పోటీలు నిర్వహించారు. ఈమేరకు ఉపాధ్యాయులు అమీనా, బాలప్ప, హెచ్.నర్సింహ మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు అన్ని కళల్లో అభివృద్ధికోసం ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. నీటి కాలుష్యాన్ని అరికట్టడంకోసం మట్టివిగ్రహాలను పూజించాలని తెలిపారు. ఈ పోటీలో సాత్విక్‌రాజ్, శ్రీకాంత్ టీమ్‌కు మొదటి బహుమతి, తనీష్, అఖిల్, మహేందర్‌గౌడ్, వెంకటేష్‌లకు ద్వితీయ బహుమతి, రిత్విక్‌రాజ్, సాయిప్రణీత, హరిక, శ్రీమేదకు తృతీయ బహుమతులను అందజేశారు. సురేందర్‌గౌడ్, భాగ్యశ్రీ, ప్రియాంక పాల్గొన్నారు.

తిప్పరాస్‌పల్లిలో న్యాయవిజ్ఞాన సదస్సు



మాట్లాడుతున్న నందునామాజీ

ఊట్కూరు: మండలంలోని తిప్పరాస్‌పల్లిలో శనివారం సర్పంచ్ సుమంగళి అధ్యక్షతన న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ మేరకు అడ్వకేట్ నందునామాజీ మాట్లాడుతూ.. పోలీస్‌స్టేషన్‌లోని కేసులను రాజీ మార్గం ద్వారా లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవాలన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కోరారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్ మోహన్, దత్తాత్రేయ, గ్రామస్తులు అంజమ్మ, నర్మద, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతుల పంపిణీ



మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం నిజాముద్దీన్

కృష్ణా: వినాయక చవితికి గ్రామాల్లోని యువకులు రసాయనాలతో తయారుచేసిన వినాయకుడు కాకుండగా మట్టిగణపతులను ఏర్పాటుచేయాలని ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నిజాముద్దీన్ విజ్ఞప్తి చేశారు. శనివారం తమ పాఠశాలలోని విద్యార్థులకు మట్టిగణపతులను పంపిణీ చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. మన పూర్వికులు మట్టితో చేసిన వినాయక విగ్రహాలనే పూజించారని, ప్రస్తుతం మనం కూడా మన పూర్వికుల వల్లే మట్టిగణపతులను పూజించుదామని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు నాగరాజు, గోపాల్‌తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఫుట్‌బాల్స్ అందజేత

నారాయణపేట: ఫుట్‌బాల్ క్రీడాకారులకు శనివారం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్య యాదవ్ తన సొంత ఖర్చులతో ఫుట్‌బాల్స్‌ను అందజేసి మాట్లాడారు. క్రీడల్లో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఫుట్‌బాల్ కోచ్ శ్రీలత, పీఈటీ రమణ తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణాలు మాఫీ చేయాలి



నూతనంగా ఎన్నికైన ఎఐపీకేఎంఎస్ గ్రామ కమిటీ నాయకులు

మద్దూరు: రైతులు బ్యాంక్‌లో తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని ఏఐపీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని అప్పిరెడ్డిపల్లిలో సంఘం జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ వ్యవసాయ విధానాలతో రైతులకు అందించే ఎరువులు, పురుగుల మందులు, యంత్రపరికరాలపై అందించే సబ్సిడీని పూర్తిగా ఎత్తివేసిందని, దీని ఫలితంగా ధరలు నాలుగింతలు పెరిగాయన్నారు. అనంతరం సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మల్లేష్, ఉపాధ్యక్షుడిగా కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా సాయిలు, సహాయ కార్యదర్శిగా వెంకటయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహులు, వెంకట్‌రాములు, నర్సింహ, అంబటిరాజు, అంజి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి ఉత్సవాలు



మరికల్‌లో జల్దిబిందె ఊరేగింపుగా వస్తున్న భక్తులు

మరికల్: మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఉత్సవాలను శనివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామశివారులోని బావి నుంచి స్వామివారికి జల్ది బిందెలను ఊరేగింపుగా తీసుకొచ్చి జల, పంచామృతాభిషేకం చేశారు. అలాగే కోట్ల ఆంజనేయస్వామివారికి పూజలు చేశారు. అనంతరం భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

తిరుమలేశుని జల్దిఉత్సవాలు

మద్దూరు: నిడ్జింత శివారులోని తిరుమలేశుడి జల్ది ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామం నుంచి మేళాతాళాల మధ్య జల్ది ఊరేగింపు నిర్వహించారు. గుట్టపై తిరుమలేశుడికి రాఘవేంద్రచారి అర్చకబృందం ఆధ్వర్యంలో అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

కోస్గి: మండలంలోని ముంగిమళ్ల శివారులో రామలింగేశ్వర స్వామిజాతర మూడు రోజులపాటు కొనసాగుతుంది. రెండోరోజు శనివారం పలు గ్రామాల ప్రజలు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. జాతర సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి రామస్వామివారి ఆలయంలో పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ లక్ష్మీఆశప్ప, ఇతర నాయకులతో కలిసి స్వామివారికి అభిషేకం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న బ్యాంకు అధికారులు

నర్వ: గ్రామాల్లో ప్రజలు డిజిటల్ నగదురహిత లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని ఏపీజీవీబీ మేనేజర్ ఆంజనేయులు సూచించారు. శనివారం లంకాల్‌లో బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత బృందంచే అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి సురక్షబీమా యోజన, అటల్ పెన్షన్ యోజనతో కలిగే లాభాలను వివరించారు. ఈ మేరకు కళాజాత బృందం మ్యాజిక్ షో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, ఫీల్డ్‌ఆఫీసర్ శ్రవణ్‌కుమార్, కళాజాత బృందం సభ్యులు రాఘవేంద్ర, మెజీషియన్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను విమర్శించడం తగదు



నిరసన వ్యక్తంచేస్తున్న నాయకులు

నర్వ: శుక్రవారం మండల పరిషత్‌లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కాంగ్రెస్‌ను విమర్శించడం తగదని నాయకులు ప్రశాంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్యసాగర్ అన్నారు. శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మను స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో దహనం చేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌రెడ్డి, గడ్డంపల్లి హన్మంతు, లక్ష్మారెడ్డి, గౌనిగోపాల్‌రెడ్డి, రవికుమార్, ఎంపీటీసీలు నీరజ్, సుధాకర్‌రెడ్డి, చెన్నయ్యసాగర్, నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

పేట –కొడంగల్ ఎత్తిపోతలు చేపట్టాలి



ఊట్కూర్‌లో ముందస్తుగా అరెస్ట్‌చేసిన పోలీసులు



పేటలో నాయకులను అరెస్ట్‌చేసి స్టేషన్‌కు తరలించిన పోలీసులు

నారాయణపేట: కేసీఆర్ పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతలను ప్రారంభిస్తున్న తరుణంలో ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని వామపక్ష నాయకులను అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి, ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం ఉన్నారు. వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం జీఓ 69అమలు చేసి పేట–కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందించాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున పోరాటం చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా అరెస్ట్‌చేసిన వామపక్ష నాయకులను వెంటనే విడుదల చేయాలన్నారు.

ఊట్కూరు: ప్రభుత్వం నారాయణపేట – కోడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాలని జలసాధన సమితి జిల్లా కో ఆర్డినేటర్ హెచ్ నర్సింహ డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభిస్తున్న సందర్భంగా శనివారం తెల్లవారుజామున హెచ్ నర్సింహను ముందస్తుగా అరెస్ట్‌చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం సోచనీయమన్నారు. 69జీఓ అమలుచేసి నారాయణపేట ప్రాంతానికి సాగునీరందించాలని డిమాండ్ చేశారు.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE AT NARAYANPET.

O.S.NO. 188 of 2021

Between:
MUSTI RAMULU ... Petitioner

AND

The Tahasildar Dhanwada & Others ... Respondents

TO,
Whom so ever concern

Take notice of the fact that the above named petitioner have filed suit for declaration of title of suit schedule land and the said case is posted on 18/09/2023 for appearance of interested persons therefore all the interested persons are direct to appear before the above court on 18/09/2023 at 10:30 A.M. before the Hon"ble court either by your self or through your advocate to defend the case failing which the case will be decided in your absence with the material available in the record.

By order of the court
K. RAJESHWAR GOUD
Advocate
Narayanpet cell: 9885629263.

స్టేట్ డైరెక్టర్‌ను కలిసినడీసీసీబీ చైర్మన్

మక్తల్: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ చిట్యాల నిజాంపాషా హైదరాబాద్‌లో శనివారం తెలంగాణ స్టేట్ డైరెక్టర్ నేతి మురళీధర్‌ను కలిశారు. జిల్లాలోని 390మంది సింగిల్ విండోలో పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేశారని, సింగిల్‌విండోలో తీసుకున్న ఎల్‌టీలోన్, రైతులకు సంబంధించిన రుణాలపై సమస్యల పరిష్కారానికి ఆయన దృష్టికి తీసుకెళ్లానని నిజాంపాషా విలేకరులకు తెలిపారు.

కేసీఆర్ సభకు తరలిన నాయకులు



నర్వలో..



ఊట్కూర్ నుంచి తరలి వెళ్తున్న నాయకులు



మరికల్ నుంచి తరలివెళ్తున్న నాయకులు

మరికల్: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను ప్రారంభించడానికి వస్తున్న సీఎం కేసీఆర్ సభకు మండలంలోని ప్రతిగ్రామం నుంచి శనివారం అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామానికి రెండునుంచి మూడు బస్సులను కేటాయించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్‌పర్సన్ సురేఖ, గోపాల్, రవి, గోవర్ధన్, బాలస్వామి, కృష్ణారెడ్డి, తిరుపతయ్య పాల్గొన్నారు.

నర్వ: పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల ప్రారంభోత్సవానికి మండలం నుంచి భారీఎత్తున బీఆర్‌ఎస్ నాయకులు తరలివెళ్లారు. ఈమేరకు గ్రామాల నుంచి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బస్సులలో కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు తరలివెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ జయరాములుశెట్టి, జెడ్పీటీసీ గౌనిజ్యోతి, వైస్ ఎంపీపీ వీణావతి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మన్న, మండ్ల చిన్నయ్య, మహేశ్వర్‌రెడ్డి, దండు అయ్యప్ప, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఊట్కూరు: నార్లాపూర్‌కు ముఖ్యమంత్రి విచ్చేస్తున్న సందర్భంగా మండలం నుంచి ప్రత్యేక వాహనాలలో కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి, అరవింద్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, నర్సింంహారెడ్డి తరలి వెళ్లారు.

నర్వ: కొల్లాపూర్‌లో నిర్వహించే బహిరంగ సభకు బీఆర్‌ఎస్ నాయకులు పెద్ద ఎత్తున నుంచి బయలుదేరారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ జయరాములుశెట్టి, జెడ్పీటీసీ గౌనిజ్యోతి, వైస్ ఎంపీపీ వీణావతి, విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మన్న, మండ్ల చిన్నయ్య, మహేశ్వర్‌రెడ్డి, కిరణ్‌ప్రకాష్‌రెడ్డి, శంకర్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రారంభోత్సవానికి వస్తున్న కేసీఆర్‌సభకు నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు బస్సులలో బయలుదేరి వెళ్లారు. అలాగే మంతన్‌గోడ్ నుంచి జెడ్పీ చైర్‌పర్సన్ వనజమ్మ సీఎం సభకు తరలివెళ్లారు.

దామరగిద్ద: నార్లాపూర్‌కు ముఖ్యమంత్రి విచ్చేస్తున్న సందర్భంగా మండలం నుంచి ప్రత్యేక వాహనాలలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. తరలిన వారిఎంపీపీ నర్సప్ప, ఈదప్ప, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఆశన్న, జెడ్పీటీసీ లావణ్య, శరణప్ప, మాజీ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, భీంరెడ్డి తదితరులు తరలివెళ్లారు.